ప్రజాశక్తి

సోమవారం 1 ఏప్రిల్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

మోటూరు ఉదయం స్ఫూర్తితో

మహిళా సమస్యలపై ఉద్యమిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి పిలుపు

8లో

ప్రజాగళం సభకు వెళ్లి వస్తూ..

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

3లో

ఇఫ్తార్ విందులో మంత్రి సురేష్

8లో

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తా..

- వెలిగొండ ప్రాజెక్టు బాధ్యత నాదే...
- నిర్వాసితులను ఆదుకుంటా..
- బటన్ నొక్కుడు సరే.. జగన్ బొక్కింది ఎంత.?
- ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు



మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



బాపట్లలో ప్రజాగళం సభకు హాజరైన జనం

ప్రజాశక్తి-మార్కాపురం, బాపట్ల

మార్కాపురం ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని, ఇక్కడి ప్రజల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తానని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం మార్కాపురం పట్టణంలో గడియారం స్తంభం సెంటరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. నవరత్నాల పేరుతో జగన్ బటన్ నొక్కింది ఎంత? జనం దగ్గర బొక్కింది ఎంత? నొక్కింది ఎంతో సమాధానం చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీల పెంచేందుకు తొమ్మిది సార్లు బటన్ నొక్కారన్నారు. ప్రజల బాగు కోసమే పొత్తులు కుదుర్చుకున్నట్లు చెప్పారు. బిజెపితో పొత్తుపై ముస్లింల ఓట్లతో లబ్ధి పొందేందుకు వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. సైకిల్ మీద పువ్వు పెట్టుకొని, జనసేన గ్లాస్ పట్టుకొని తొక్కుకుంటూ ముందుకు పోవాలన్నారు. వైసిపి తరపున ఎర్ర చందనం స్మగ్లర్లు పోటీలో ఉన్నారని వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని పరోక్షంగా విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించడం ఏమిటన్నారు. నిజంగా సిఎం జగన్ ఓ దద్దమ్మేనని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు బాధ్యత ▶ 2లో



చంద్రబాబు వెంట ఉన్న మాగుంట, కందుల



చంద్రబాబును సన్మానిస్తున్న బాపట్ల అభ్యర్థి నరేంద్రవర్మ

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

యర్రగొండపాలెం ఎస్ఐ సుదర్శన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుదర్శన్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం, ర్యాలీలు తదితర కార్యక్రమాల కోసం సంబంధిత అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం నిర్వహించు కోవాలని సూచించారు. అంతే కాకుండా ఇతర పార్టీల వారిని కించపరిచి వారి మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం కూడా కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని తెలిపారు. నేరుగానైన లేదా వివిధ ప్రసార మాధ్యమాలు లేదా సామాజిక మాధ్యమాల్లో వ్యవహరించి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రూ.లక్షకు మించి నగదును రవాణా చేయకూడదని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో నగదును తీసుకెళ్తే తప్పనిసరిగా రశీదులు చూపించాలన్నారు. లేదంటే డబ్బులను సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ సుదర్శన్

అనుమతి తప్పనిసరి..

ఎన్నికల సమయాల్లో గతంలో జరిగిన సంఘటనల దృష్ట్యా కొందరిని బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. రాజకీయ నాయకుల సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలకు పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనుమతులు లేకుండా మైకుల్లో ప్రచారం చేసినా, సభల్లో రెచ్చగొట్టేలా మాట్లాడినా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సామాజిక మాధ్యమాలపైనా..

గతంతో పోల్చితే ఇప్పుడు ప్రచార బాణి అంతా మారింది. స్మార్ట్ ఫోన్లు పెరిగిపోవడంతో అంతా వీటిపైనే ఆధారపడుతున్నారు. యువత ప్రధానంగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిని అధికంగా వినియోగిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా అవమానకరంగా పోస్టులు పెట్టినా, వీడియోలు, ఫొటోలు మార్ఫింగ్ చేసి పోస్టు చేసినా, వ్యక్తిగత విమర్శలకు పాల్పడినా, వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసినా వాటిపై దృష్టి సారించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టి వారికి బహుమతులు, కానుకల రూపంలో ఇవ్వాలని ప్రయత్నించినా వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీటన్నింటికి అయిన వ్యయాన్ని సంబంధిత అభ్యర్థి రోజు వారీ ఖర్చుల్లో నమోదు చేస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు సహకరించాలని యర్రగొండపాలెం ఎస్ఐ సుదర్శన్ కోరారు.

మార్కాపురం జిల్లా ఏర్పాటుచేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

తనదేనన్నారు. వెలిగొండ కోసం త్యాగం చేసిన నిర్వాసితులను తానే ఆదుకుంటానని చెప్పారు. ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డితో పాటు మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని చంద్రబాబు కోరారు. సభలో మాగుంట శ్రీనివాసులరెడ్డి, కందుల నారాయణరెడ్డి, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు నూకసాని బాలాజీ పాల్గొన్నారు.



ఆమంచికి మద్దతు తెలియజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

'ఆమంచి'కి వడ్డెర సంఘం మద్దతు

ప్రజాశక్తి-వేటపాలెం: మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్‌కు పందిళ్లపల్లిలోని ఆయన ఇంటి వద్ద ఆదివారం వడ్డెర సంఘం నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెము అంజమ్మ, మాజీ ఎంపీటీసీ వేటపాలెం, రాష్ట్ర వడ్డెర సంఘం యువ నాయకులు మల్లెల శీను, కొంతమంది ప్రజలు ఆమంచి కృష్ణమోహన్ వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయినా ఎన్నికలలో పోటీ చేస్తే మా మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పిటిసి తిరుమలాదేవి కూడా పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు తరలిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురంలో జరిగే ప్రజాగళం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభకు పొదిలి మండలం నుంచి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ పండు కుంచేపల్లి గ్రామ పంచాయతీ నుంచి తరలివెళ్లిన అనిల్ ఆధ్వర్యంలో భారీ వాహనాలు టిడిపి నాయకులు, పట్టణంలో మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమాంసాహెబ్ ఆధ్వర్యంలో భారీగా మైనార్టీలు తరలివెళ్లారు.

రాఘవరెడ్డిని కలిసిన పొదిలి ముస్లిం నాయకులు

ప్రజాశక్తి-పొదిలి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం బహిరంగ సభ సందర్భంగా మార్కాపురం వచ్చిన జిల్లా టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డిని స్థానిక టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లా ఖుర్దూస్, షేక్ షాహిద్ తదితరులు ఉన్నారు.



మాగుంట రాఘవరెడ్డిని కలిసిన పొదిలి మైనార్టీ నాయకులు

ఎమ్మెల్యే సీటు స్థానిక బీసీలకే కేటాయించాలి

ప్రజాస్వామ్య ఐక్యవేదిక

ప్రజాశక్తి-చీరాల

బీసీలకు రాజ్యాధికారం కావాలని ఆ దిశగా రాజకీయ పార్టీలు అన్ని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును స్థానిక బీసీలకే కేటాయించా లని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య నాయకుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ అధ్యక్షతన స్థానిక గడియార స్తంభం సెంటర్లో బహిరంగ సభను నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అందరూ ఎంతో ఐక్యతగా ఉంటారని అన్నారు. చేతివృత్తుల వారు పెద్ద సంఖ్యలో ఉన్నారని, స్థానిక బిసిలకే సీటు కేటాయిస్తే స్థానిక పరిస్థితులపై అవ గాహన కలిగి ఉంటారని, తద్వారా సమస్యలకు పరిష్కారం వెంటనే లభిస్తుందని అన్నారు. బాపట్ల అభ్యర్థి విషయంలో కూడా టిడిపి అధిష్టానం జనసేన, బిజెపితో కుమ్మక్కై, తెలం గాణ రాష్ట్రం నుంచి బిజెపి వ్యక్తిని తీసుకువచ్చి ఇక్కడ పోటీ చేయిస్తుందని, ప్రశ్నించేవాళ్లు లేకపోవడంతోనే రాజకీయ పార్టీలు పెత్తనం చేస్తున్నాయని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి జరగాల న్నా స్థానిక బీసీలకే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మోహన్‌రావు, బీరక సురేంద్ర, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్మన్ సజ్జా హేమలత, ప్రజాసంఘాల నాయకులు ఎన్ మోహన్ కుమార్ ధర్మ, గోశాల ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, మాచవరపు బాబురావు, జూలియన్, శీలం రవి తదితరులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

అలరించిన చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని మదర్స్ హగ్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి శ్రీకంఠ, సుదర్శన గ్రానైట్స్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.రమాలక్ష్మి, ఎస్‌కె.శిలార్,ఎస్‌కె. జానీ,బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, సుచరిత, అంజలి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

దొడ్డవరంలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల వపరిధిలోని దొడ్డవరం గ్రామంలో ఆదివారం సిఆర్‌ఎఫ్, పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. ఎస్‌ఐ మహేష్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొనేందుకు భరోసా కల్పిస్తూ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, సిఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

200 పనిదినాలు కల్పించాలి

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కూలీలకు ఇస్తున్న రోజు వారీ వేతనం రూ.300 ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా రోజు వారీ వేతనం రూ. 600 ఇవ్వాలన్నారు.ఈ ఏడాది వడగాలులు, ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో టెంట్లు పట్టలు, మజ్జిగ, మంచినీళ్ల లాంటి వసతులు కల్పించాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు అందజేయాలన్నారు. నూతన పనిముట్లు పంపిణీ చేయాలన్నారు.

టిడిపి నాయకుల సమావేశం

కొండపి : స్థానిక కార్యాలయంలో టిడిపి నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కొండపిని ఆటోనగర్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డపాటి యలమందనాయుడు, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, సుబ్బారామయ్య, బి.సోమయ్య, మండల యూత్ నాయకులు కాలేషా, నేతి రవికుమార్ పాల్గొన్నారు.

నేడు ఆంజనేయస్వామి తిరునాళ్ల

దర్శి : దర్శిలోని శ్రీ సువర్చల సమేత శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా పూజా కార్యక్రమాలు కోలాటం, బందావన్ భజన నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సంఘం అధ్యక్షుడు దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టిపాపారావు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకు విఘ్నేశ్వర పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రికి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ఆర్గనైజర్ మాదాసు నారాయణ తెలిపారు.

తిరునాళ్లకు ముస్తాబైన వెలుగొండ స్వామి ఆలయం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల మండలం గార్లదిన్నె పంచాయతీ పరిధిలోని వెలుగొండ క్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి (గజోత్సవం) తిరునాళ్ల సోమవారం వైభవంగా జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడోత్సవం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, ధర్మకర్తల పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ సామాజిక వర్గాల చెందిన అన్న సత్రాలలో అన్నదానాలు ఏర్పాటు చేశారు. మార్కాపురం, పొదిలి ఆర్‌టిసి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. వెలుగొండస్వామి ఆలయం, కొండపైన లక్ష్మీదేవి ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా షామియానాలు ఏర్పాటు చేశారు. దాతలు చలివేంద్రాల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. సోమవారం రాత్రి బ్రహ్మంగారి నాటకం, సత్య హరిచంద్ర, చెంచులక్ష్మి తదితర పౌరాణిక నాటకాలు శ్రీకష్ణదేవరాయ, శ్రీకష్ణ యాదవ సత్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



ముస్తాబైన ఆలయం

రాఘవరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో తన ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చినట్లు ఎంఇఒ పివి.రాఘవరావు తెలిపారు. వెల్లంపల్లిలోని ఆవాస్ హోటల్లో ఇంకొల్లు ఎంఇఒగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన రాఘవరావు సన్మాన సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూమద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఒకటిగా చేరి తన ఉద్యోగ విరమణ సభ నిర్వహించడం తన అదష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు చదువు చెప్పిన గురువుకు సన్మానించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రాఘవరావు దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు అలరించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇనమనమెళ్లూరులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని ఇనమనమెళ్ళూరు గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయ్ కుమార్ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఆడాక స్వాములు, గ్రామ అధ్యక్షుడు నైనాల భావన్నారాయణ,యూనిట్ ఇన్‌ఛార్జి దొప్పా శేషయ్య, మండవ గోపి చంద్, మాజీ ఎంపిటిసి మందపల్లి శ్రీను, బూత్ ఇన్‌ఛార్జి దొప్పా సుబ్బారావు, భీమవరపు శ్రీనివాసరావు,ఉప్పుగుండూరి వీరాంజనేయులు, గంగవరపు ప్రసన్న కుమార్, గంగోలు శ్రీను, బొజ్జా మంగమ్మ, తుపాకుల రమేష్ , సుబ్బారావు, మేకల అంజయ్య, ఎండ్లూరి సురేష్, గంగవరపు జోసఫ్ ,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గుద్దేటి సురేష్ బాబు, మాదాసు ఉమామహేశ్వర రావు ,నైనాల మురళీ కృష్ణ ,వెంకంశెట్టి అనిల్ ,సింగంశెట్టి హరికష్ణ ,ప్రసాదరావు పాల్గొన్నారు.

'భైరవకోన' సందర్శన

సిఎస్.పురం : శ్రీభైరవేశ్వరస్వామి దేవస్థానాన్ని నెల్లూరు జిల్లా కందుకూరు ఎంపియుపి (జిపి) స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు శ్రీ భైరవేశ్వరస్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు ఆలయ చరిత్ర గురంచి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాల గురించి ప్రచారం

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని కండ్లగుంట గ్రామంలో టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్.విజయకుమార్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడక స్వాములు, మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి,టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు గుమ్మడి సాయి బాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్,పిట్టు సురేష్,ప్రభుదాస్, మున్నంగి పున్నారెడ్డి,అత్తింటి రవి, కనగాల శ్రీనివాసరావు, జాన్సన్,సెల్వ, ధనుస్, సాయి చరణ్, అత్తింటి పౌల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు వెళ్లి వస్తూ...

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బాపట్ల : చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరై తిరిగి వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మతి చెందాడు. ఈ ఘటన పట్టణ శివారు ప్రాంతంలోని చిల్లర గొల్లపాలెం వద్ద ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అప్పికట్ల గ్రామానికి చెందిన కుంచాల రత్తయ్య (52) అనే వ్యక్తి మతి చెందాడు. రత్తయ్య బాపట్ల నుంచి అప్పికట్లకు బైకుపై వెళ్తుండగా ఆర్‌టిసి బస్సు ఢీకొంది. దీంతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్‌ఐ రజాక్ తెలిపారు.

తిరుపతిరావుకు నివాళి

హనుమంతునిపాడు : స్థానిక సీతారాంపురం ఎస్‌సికాలనీకి చెందిన ఆంద్రా తిరుపతిరావు గుండె పోటుతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సీతారాంపురం గ్రామ టిడిపి అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, సందర్శించి నివాళులర్పించారు.



మృతిచెందిన అజయ్

చెట్టుకు ఢీకొన్న బైకు

ఒకరు మృతి, మరో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఓ పచ్చాకు కూలీ మృతిచెందాడు. మరో కూలీకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జరుగుమల్లి మండలం వావిలేటిపాడు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. జె.పంగులూరు మండలం దైవాలరావూరుకు చెందిన అంగలకుర్తి అజయ్(30), ఎన్.ఏసు మరి కొంత మంది కూలీలతో కలిసి ఇటీవల పచ్చాకు పనుల కోసం జరుగుమల్లి మండలం పంగులూరువారిపాలెంకి వచ్చారు. చికెన్ తెచ్చుకొనేందుకు బైకుపై వెళ్తుండగా ఘటన స్థలంలో రోడ్డు మలుపు వద్ద బైకు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో అంగలకుర్తి అజయ్ అక్కడికక్కడే మతిచెందాడు. యేసుకు తీవ్ర గాయాలయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు హాస్పిటల్‌కు తరలించారు. జరుగుమల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు అదుపు తప్పి ..

ఓ వ్యక్తి దుర్మరణం, మరో వ్యక్తికి గాయాలు

కొండపి : బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు దుర్మరణం మరో యువకుడికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని నేతివారిపాలెం పాలెం గ్రామంలోని సాయిబాబా గుడి వద్ద ఆదివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...చీమకుర్తి చెందిన రాగం చరణ్(26), చీమకుర్తి మండలం పులికొండ గ్రామానికి చెందిన మోరబోయిన భార్గవ్ బైకుపై జరుగుమల్లి మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలోనున్న పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్దకు వచ్చారు. అమ్మవారిని దర్శించుకొని అనంతరం బైకు స్వగ్రామాలకు బయలు దేరారు. బైకు ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి అదుపు తప్పి చెట్టును ఢీకొంది. దీంతో చరణ్ అక్కడక్కడే మృతి చెందాడు. భార్గవ్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో కొంపడి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మృతుడు చరణ్‌కు భార్య, రెండేళ్ల పాక ఉన్నారు. హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కల్వర్టులో కారు బోల్తా

శింగరాయకొండ : కారు అదుపు తప్పి నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టులో బోల్తా కొట్టింది. ఈ ఘటన శింగరాయకొండ-కందుకూరు మధ్య కనుమళ్ల గ్రామం వద్ద నూతనంగా కల్వర్టు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఆ సయమంలో కారులో డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డాడు.

అరటితోట దగ్ధం

గిద్దలూరు రూరల్ : మండల పరిధిలోని దిగువమెట్ట గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అరటి తోట దగ్ధమైంది. ఈ ఘటనలో గ్రామానికి బిలావత్ సాలి బాయ్‌కి చెందిన నాలుగున్నర ఎకరాల్లోని అరటి తోట దగ్ధమైంది. అదేవిధంగా అరటి తోటకు నీరు పెట్టేందుకు ఏర్పాటు చేసిన డ్రిప్ పైపులు, ప్రెజర్ పైపులు కూడా కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో రూ.10 లక్షల మేర నష్టం వాటిలినట్టు బిలావత్ సాలి బాయ్ ఆవేదన వ్యక్తంచేశారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

అక్కడక్కడ మరమ్మత్తులు చేసి... చేశామనిపించుకున్న అధికారులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండల కేంద్రమైన ఇంకొల్లు నుంచి వివిధ గ్రామాలకు పోయే రోడ్లన్నీ గుంటల మయంగా ఉన్నాయి. ప్రధానంగా ఆర్ అండ్ బి రోడ్డైన ఇంకొల్లు, గంగవరం, పంగులూరు రోడ్డు, ఇంకొల్లు, నాగండ్ల రోడ్డు, ఇంకొల్లు, కడవకుదురు రోడ్డు, ఇంకొల్లు, సంతరావూరు మీదగా చీరాల పోయే రోడ్డు, ఇంకొల్లు నుంచి తిమ్మ సముద్రం మీదుగా చీరాల పోయే రోడ్డు, ఇంకొల్లు, నాగండ్ల, ద్రోణాల రోడ్డు, అడ్డరోడ్డు నుంచి ఇడుపులపాడు మీదుగా సుదివారిపాలెం, నాగండ్ల, ద్రోణాదుల రోడ్డు, పావులూరు నుంచి నాగండ్ల మీదగా కోళ్లపూడి, మార్టూరు జాతీయ రహదారికి పోయే రోడ్డు, ఇంకొల్లు, దగ్గుబాడు, పోతినవారిపాలెం, స్వర్ణ రోడ్డు, ఇంకొల్లు, హనుమోజిపాలెం, జరుబులవారిపాలెం, కేశవరప్పాడు రోడ్డుతోపాటు పాత మద్రాస్ రోడ్డుగా ప్రసిద్ధి పొందిన ఇంకొల్లు నుంచి దగ్గుబాడు, వంకాయలపాడు, నూతలపాడు, పర్చూరు రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహన ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. టీవీ వల్ల అక్కడక్కడ కొన్ని రోడ్లు మరమ్మత్తులు చేపట్టినప్పటికీ అవి తాత్కాలికంగానే ఉన్నాయి. నిదానంగా ఇంకొల్లు, దగ్గుబాడు, నతలపాడు రోడ్డు, ఇంకొల్లు, నాగళ్ల రోడ్లు గత నాలుగేళ్ల నుంచి వాహన ప్రయాణికులతో పాటు ఆయా గ్రామాల్లో వ్యవసాయ పనులు చేసుకునే ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులకు సైతం ఇబ్బందిగానే ఉన్నాయి.



గుంటలు పడి ప్రమాదకరంగా ఉన్న ఇంకొల్లు, కడవకుదురు రోడ్డు

పరిమితికి మించిన లోడుతో టిప్పర్లు

ఇంకొల్లు, నాగండ్ల, కోళ్లపూడి రోడ్డు ప్రధానంగా కాల్లపూడి, ద్రోణాల, బొబ్బేపల్లి గ్రామాల్లోని గ్రావెల్ కొండల నుంచి ఎర్ర మట్టి గ్రావెల్‌తో పాటు గ్రానైట్ కంపెనీల వద్ద ఉన్న వ్యర్థాలైన డస్టుతో పాటు వివిధ రకాల ముక్కలను గుత్తేదారులకు సంబంధించిన టిప్పర్లలో పరిమితికి మించిన లోడుతో ఈ రోడ్లలో ట్రిప్పర్లు తిరగడంతో రోడ్డు మొత్తం గుంతల మయమైంది. రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి.

ట్రిప్పర్ల యజమానులకు రాజకీయ అండ తోడవటంతో అధికారులు నోరెత్తడంలేదు. గ్రావెల్ కస్టర్ల వద్ద నుంచి గ్రావెల్ రవాణా చేసే యజమానులతోపాటు గ్రావెల్ కొండలు కాంట్రాక్టుకు తీసుకున్న కాంట్రాక్టర్లకు ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉండుటంతో అదనపు లోడుతో రోడ్లపై ప్రయాణిస్తున్న టిప్పర్లను సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఆయా అధికారులకు సంబందిత వర్గాల నుంచి నెల మామూళ్లు పుచ్చుకోవటం తప్పనిసరి అయ్యింది. కడవకుదురు, చిన్నగంజాం, పందిళ్ళపల్లి ప్రాంతాల నుంచి ఇసుక ట్రాక్టర్లు నిత్యం ఇంకొల్లు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పంగులూరు మండలంలోని బోదవాడ, ఆరికట్లవారిపాలెం, మల్లవరం, కళ్ళంవారిపాలెం గ్రామాలకు ట్రాక్టర్లు, టిపర్ల ద్వారా రవాణా జరుగుతూనే ఉంది. అదే విధంగా కోళ్లపూడి, తాటివారిపాలెం, బొల్లాపల్లి, ద్రోణాదల గ్రామాల్లోని కొండల నించి చిన్నగంజాం, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, జె పంగులూరు, నాగులుప్పలపాడు మండలాల్లోని గ్రామాల్లో వివిధ నిర్మాణాలు, కట్టడాలకు, అంతర్గత రోడ్లకు గ్రావెల్ క్రషర్లు, గ్రానైట్ కంపెనీల వ్యర్థాలు తరలిస్తుంటారు. అధిక లోడుతో ట్రిపర్లు గ్రామాల్లో తిరుగుతుండటంతో రోడ్లు కుదేలవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.



గుంటలు పడిన ఇంకొల్లు - గంగవరం రోడ్డు



నూతన దుస్తులు పంపిణీ చేస్తున్న టీచర్ స్వర్ణలత

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని దగ్గుబాడు వాస్తవ్యులు కాకి శాంసన్, సునంద కుమార్తె ఈదుమూడి జెడ్‌పి హైస్కూల్ టీచర్ స్వర్ణలత ఈస్టర్ పండుగ సందర్భంగా 25మంది వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆమెతోపాటు రత్నం, శ్రీనివాసరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి పాల్గొన్నారు.



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

గుండె వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - బాపట్ల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విజయలక్ష్మిపురం రోటరీ కళ్యాణ మండపంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిభిరానికి అనూహ్య స్పందన లభించింది. రోటరీ అధ్యక్షులు ఆర్ వీర రాఘవయ్య మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో ఆయాసం, గుండె దడ, గుండెనొప్పి, గుండె బరువుగా ఉండటం, తల తిరగటం, ఎడమ చేయి లాగడం, ఎక్కువకాలంగా షుగర్ ఉండటంవల్ల వచ్చే గుండె జబ్బులకు ఈసీజీ, ఈసిహెచ్‌ఓ పరీక్షలు ఉచితంగా చేసినట్లు తెలిపారు. శిబిరంలో సుమారు 100మందికి వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. శిభిరంలో డాక్టర్ సుకుమార్, డాక్టర్ సాయి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు, మెడికల్ క్యాంపు చైర్మన్ తాళ్లూరి మల్లికార్జునరావు, కోశాధికారి వి శ్రీనివాసరావు, కార్యదర్శి కె ఉపేంద్రగుప్త, మొరిశెట్టి సుధీర్ కుమార్, బుర్ల రామ సుబ్బారావు, ఏలూరి హరిబాబు, జాగర్లమూడి లక్ష్మి, కొత్త ప్రసాద్, టివి సత్యనారాయణ, జిట్టా శ్రీనివాసరావు, జెవి కృష్ణారావు, టి సుబ్బారావు పాల్గొన్నారు.



సమావేశంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ

పునరాలోచన చేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

మొదటి నుంచి ప్రతిపక్ష పార్టీలు వాలంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనే ఆలోచనతోనే ఉన్నాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాలంటరీల విధులపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించడం పట్ల ఆయన అసహన వ్యక్తం చేశారు. ప్రతి నెల మొదటి రోజు అవ్వతాతలకు పెన్షన్ ఇచ్చే సౌకర్యానికి భంగం కలుగుతుందని పేర్కొన్నారు. సిటిజన్ ఫోరం ఫర్ డెమోక్రసీ అనే సంస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల సేవలను నిలుపుదల చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటింటికి పెన్షన్లు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే ఇలా ఫిర్యాదు చేశారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కూడా 34లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారు కాదా, కేవలం పెన్షన్లు ఇస్తేనే ప్రజలు ఓటేస్తారాని ప్రశ్నించారు.

'వరాల గోరుముద్దలు' కావ్యం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

'సృజన' మహిళా మణులే ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. ప్రముఖ కవయిత్రి యనమండ్ర వరలక్ష్మి 'వరాల గోరు ముద్దలు' కావ్యవిష్కరణ సభ ఆదివారం కాళికా సమేత కమతేశ్వర స్వామి ఆలయంలో కొల్లా భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. రొటేరియన్ నర్రా శ్రీలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభించారు. సృజన ప్రార్థనా గీతాన్ని చుండూరి కాళీప్రసన్న ఆలపించారు. పిల్లలను ఆకట్టుకునే విధంగా వరలక్ష్మి రచన ఉందని భువనేశ్వరి పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి ఈ కావ్యాన్ని ఆవిష్కరిస్తూ తనకు బాధ్యతనప్పగించిన సృజనకు ధన్యవాదాలు తెలిపారు. తొలి ప్రతిని వాసవీ, వనితా క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఉమా అన్నపూర్ణ స్వీకరించారు. న్యాయవాది కొత్తమాసు కుసుమలత మాట్లాడుతూ 'వరాల గోరుముద్దలు' లోని కవితలను ఉదహరిస్తూ రసరమ్యంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మువ్వల కాశీ విశాలాక్షి, దాస్యం లక్ష్మీ రాజ్యం, కథా రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతి, గాడేపల్లి దివాకరదత్, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), అన్నమనేని వెంకటరావు, షేక్ మహమ్మద్ రఫీ, రోటరీ అధ్యక్షులు మురళీ కృష్ణ, సంకా బాబు, వారణాసి రఘు రామ శర్మ, శతావధాని నారాయణం సుబ్రహ్మణ్యం, అద్దంకి లెవి ప్రసాద్, జ్యోతి చంద్రమౌళి పాల్గొన్నారు.



కావ్యపుస్తకావిష్కరణ చేస్తున్న ప్రిన్సిపాల్ గాయత్రి



సమావేశంలో వైసిపి అభ్యర్థి యడం బాలాజీ

కలసి పనిచేద్దాం

ప్రజాశక్తి - కారంచేడు

నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి విభేదాలు లేకుండా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుస్తుందని వైసిపి పర్చూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. చీరాలలోని తన కార్యాలయంలో కారంచేడు నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఆదివారం నిర్వహించారు. కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, పర్చూరు ఎఎంసీ మాజీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, ఉప్పలపాటి ఆనీల్, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు కొడాలి ధర్మానంధరావు, గోగినేని బుల్లెబ్బాయి, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భవనం వెంకటేశ్వారెడ్డి, గోగినేని సతీష్ కుమార్, భవనం శ్రీరామ రెడ్డి, కొణిదెల రాజకుమారి, చిన్న, మాదాసు కుమారి, తోటకూర శ్రీనివాసరావు, బోడావుల హరిబాబు, సుబ్రమణ్యం, సీహెచ్ సుబ్బయ్య, టీ చింపిరమ్మ, నూర్బాషా, మీరయ్య, గుదిబండి నాగిరెడ్డి, ఎం నాగేశ్వరావు, కుంభా సుజాత, నాయకులు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ గేరా స్వరాజ్ కుమార్ అధ్వర్యంలో 200 మంది వైసిపిలో వైసిపి అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో చేరారు.

బాలికలకు పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పోషకాహార లోపంతో బాలికలు అనారోగ్య సమస్యలకు గురి కాకుండా వారి సంరక్షణే లక్ష్యంగా ఎఫర్ట్ సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, జాష్టి అనురాధ పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో 100మంది పేద ముస్లిం కుటుంబాలకు చెందిన బాలికలకు అమెరికాకు చెందిన ఏకం సంస్థ ఆర్థిక సహకారంతో 15రకాల పౌష్టికాహార కిట్లను ప్రత్యేకంగా తయారు చేయించి ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాలికలు చదువు ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. అటువంటి వారికి సరైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉండి మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. నిరుపేద బాలికల సంరక్షణ కోసం ఎఫర్ట్ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, ఈశ్వరప్రసాద్, మాజీ అధ్యక్షులు శానంపూడి లక్ష్మయ్య, షేక్ ఖాజా హుస్సేన్, చెన్నుపాటి బసవరాములు, రావి అంకమ్మచౌదరి పాల్గొన్నారు.



బాలికలకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అంజాద్ బాషాను కలిసిన డాక్టర్ అలీబేగ్

ప్రజాశక్తి - మార్కాపురం

డిప్యూటీ సిఎం అంజాద్ భాషను కడపలోని ఆయన కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి సన్మా నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష, ముత్తవల్లి అసోసియేషన్ అధ్యక్షులు షఫి, జామియా మసీదు ముత్తవల్లి మీర్జా సబ్దర్ అలీబేగ్ పాల్గొన్నారు.



అంజద్‌బాషాను సన్మానిస్తున్న డాక్టర్ మీర్జాషంషీర్‌అలీబేగ్

టిడిపి, జనసేన కో ఆర్డినేటర్‌గా రవికుమార్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్, చీరాల

పర్చూరు, చీరాల నియోజకవర్గాల టిడిపి, జనసేన సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్‌గా చీరాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు పొగడదండ రవి కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివ రావు ఆదివారం ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం రెండు నియోజక వర్గాల్లో టిడిపి, జనసేన కార్యకర్తలను సమన్వయం చేయాలని సూచించారు.



పొగడదండ రవికుమార్

వైసిపితోనే అన్ని వర్గాలకు న్యాయం

మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



స్థానికులతో మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

వైసిపి అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శిలోని హ్యాపీ హోమ్స్‌లో ఇంటింటికీ శివనన్న కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మితంజిరెడ్డి, తిరుపతిరెడ్డి, ఎస్ఎం.బాషా, వైసిపి పట్టణ అధ్యక్షుడు కట్టికోటి హరీష్, నాయకులు నారాయణరెడ్డి, శేఖర్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వైసిపిని ఇంటికి పంపాలి : దామచర్ల



మాట్లాడుతున్న దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు జగన్మోహన్‌రెడ్డి పాలనలో విసుగు చెందినట్లు తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. నిత్యవసర ధరలు పెరిగిపోవటంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తొలుత పాత శింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మందలపు గాంధీచౌదరి, సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపురెడ్డి, వెంకటసుబ్బారావు, పులి ప్రసాద్, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, ఇమ్మడిశెట్టి రామారావు, సుదర్శి ప్రసాద్‌రావు, నక్క బ్రహ్మేశ్వరరావు, జనసేన నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చిన్న రంగమన్నార్

'రైస్'లో వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండలం వల్లూరు గ్రామ సమీపంలోని రైస్ కష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్సిస్టిట్యూట్‌లో ఇసిఇ విభాగం విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఇస్కాల చిన్నరంగమన్నార్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి వారిని అభినందించారు. ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులు, సీనియర్లు, జూనియర్లు విషయాల్లో చదువుపై ఎలా ఆసక్తి పెంచుకోవాలనే అంశాలపై చర్చించుకున్నారు. సీనియర్ విద్యార్థులు అనుభవాలను జూనియర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అందరినీ అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, కళాశాల డైరెక్టర్ ఎవి.భాస్కరరావు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రమణయ్యకు సన్మానం



రమణయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-సిఎస్.పురం

అంకితభావంతో పనిచేసి విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల్లో మూడి రమణయ్య అగ్రణ స్థానంలో ఉంటారని సిఎస్.పురం ఎంఇఒ జె.ప్రసాదరావు పేర్కొన్నారు. కొందబోయి నపల్లి ప్రధానోపాధ్యాయుడు ముడి రమణయ్య ఉద్యోగ విరమణ సన్మాన సభ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.వెంకట నదియా అధ్యక్షతన పి.మాలకొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సహజమని తెలిపారు. ఎంఇ-2 రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ ముడి రమణయ్య రెండు జిల్లాలలోనూ మంచి పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు. ఉపాధ్యాయ జీవితంలో మూడి రమణయ్య నిబద్ధతతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం రమణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, ఉప్పలపాడు గ్రామ సర్పంచి ప్రవీణ్‌కుమార్, బోయమడుగుల ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచి బొట్ల చిరంజీవి, నాయకులు చప్పిడి సుబ్బయ్య, మిరియం వెంకటేశ్వర్లు, భువనగిరి వెంకటయ్య, పి. వెంకటేశ్వరరెడ్డి, పాములపాటి నరసయ్య, హుస్సేన్‌రెడ్డి, మితేకాల గురవయ్య, అంబాల చిన్న వెంకటరెడ్డి, మురార్జీ, లాయర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు షేక్ నాయబ్‌రసూల్, పి.రాజ్‌కుమార్, కమ్మనేతి వెంకటేశ్వర్లు, జెఎస్.ఆనంద్‌బాబు, జి.రామకష్ణ, కె.చెన్నయ్య, బత్తుల రవీంద్ర, సతీష్, ఎలికా శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఇర్లకొండయ్య, పఠాన్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.



చదలవాడ గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి నాగార్జున

పేదల సంక్షేమానికి కృషి

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని చదలవాడ గ్రామంలో మంత్రి ఆదివారం పర్యటించారు. తొలుత ఎస్‌సి కాలనీలోని అంబేదర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి, సర్పంచి దాసరి వరప్రసాదు ,కష్ణయ్య, జెసిఎస్ కన్వీనర్ కొమ్మూరి సుధాకర్ రావు, పోలినేని కోటేశ్వరరావు, పక్కెల వజ్రం బాబు, కోయి హనుమయ్య,పేరాల చెన్నకేశవులు మాదాసు రాంబాబు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

పామూరుకు చెందిన పలువురు ఆదివారం టిడిపిలో చేరారు. స్థానిక అవరావతి గ్రౌండ్‌లో టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు టిడిపిలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో ఎంపిటిసి షేక్ నాసర్ బి,16వ వార్డు మెంబరు షేక్ నాయబ్ రసూల్, 17వ వార్డు పఠాన్ రఫీ, 13వ వార్డు మెంబర్ సబీనా, వలంటీర్ సుభాని, ఖదీర్, జిలాని, మీరావలి, రసూల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం



సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలతిపారు. బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గ అభివృద్ధి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డితోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగట సంఘ నాయకుడు పల్లా మాలకొండయ్య, నూర్ బాషా సంఘం నాయకులు షేక్ బారాయ్ మామ్, బాల మదార్, మౌలాలి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కనిగిరి మనోహర్ రావు, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవరావు, ముదిరాజ్ సంఘం నాయకులు ఇండ్ల కోటేశ్వరరావు, ఈర్ల విజయరామరాజు, వాల్మీకి సంఘం నాయకులు చొప్పరపు తిరుపతయ్య, గడ్డి నరసింహులు, సుబ్బారావు, యాదవ సంఘం నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, చింతం పెద్ద శీను, చీర్ల నాగ, సూర్య బలిజ సంఘం నాయకులు చెరుకూరి నరసింహారావు, సీదా విశ్వేశ్వరరావు, మద్దెల ఆంజనేయులు, మేదర సంఘం నాయకుడు వీర నరసింహులు, గౌడ సంఘ నాయకులు బ్రహ్మం గౌడ్, కెవిఎస్ గౌడ్, శాలివాహన సంఘం నాయకుడు ఆంజనేయులు, రజక సంఘ నాయకులు చిలకపాటి లక్ష్మయ్య, వడ్డెర సంఘ నాయకులు రత్తయ్య, మైనారిటీ సంఘ నాయకులు జానీ, నజీముద్దీన్, జంగం సంఘ నాయకుడు బాలయ్య ,దొమ్మర సంఘం నాయకులు అన్నపరెడ్డి కొండయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచాలి



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించే విధంగా కార్యక్ర మాలు రూపొందించాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్ పేర్కొన్నారు. స్థానిక గాంధీనగర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ వార్షి కోత్సవాలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపు తాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహిం చడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోమా శేషాద్రి, చేనేత సొసైటీ అధ్యక్షుడు అవ్వారు ఆదినారాయణ,లయన్స్‌క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, యుటిఎఫ్ అధ్యక్షుడు ఎస్‌కె.అక్బర్, నాయకులు వీరారెడ్డి, హరిబాబు, ఉపాధ్యాయులు పి.రమేష్ కుమార్, సుబ్బలక్ష్మి,శైలజ, శివకుమారి, నాగలక్ష్మి, కాసుల యానాదిశెట్టి, డ్యాన్స్ మాస్టార్ గణేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బి. హరిబాబు

సేవా సంస్థ సభ్యుల సమావేశం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని గీతం హైస్కూల్లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల సమావేశం గుంటక రామలక్ష్మమ్మ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.హరిబాబు మాట్లాడుతూ దాతల సహకారంతో మానవత ఆఫీసు ప్రహరీ నిర్మాణం రూ.2 లక్షల వ్యయంతో పూర్తి చేసినట్లు తెలిపారు. ఉచితంగా ఫ్రీజర్ బాక్సులు ఇచ్చే విషయంపై పెద్దఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కోటపాటి నారాయణ, ట్రెజరర్ మహంకాళి నరసింహారావు, చైర్మన్ జెట్టి సూర్యచంద్రశేఖరరెడ్డి, మారెళ్ళ లక్ష్మినారాయణ, మునగపాటి వెంకటరత్నం, సుధాకరరెడ్డి, గీతం హైస్కూల్ అధినేత కె.లక్ష్మణ్, నర్రా యలమంద, బాబూరావు, భాస్కర్ పాల్గొన్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ 2వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి, బాలత్రిపుర సుందరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వైసీపీ అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపారు. సంక్షేమం ముసుగులో ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. గ్రామాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం ప్రజలు ఆలోచించాలని కోరారు. అప్పులు చేసి కాకుండా సంపద సృష్టించి మరింత సంక్షేమాన్ని అందించే విధంగా ఉండాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరం ఎస్సీ కాలనీ వాసులకు ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ నివేశన స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే నివేశ స్థలాలతో పాటు గృహాలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సామాజిక సర్వేలో నమోదైనప్పుడు వారి వయసు 17 సంవత్సరాలు అయితే నేడు వారికి వివాహమై పిల్లలు పుట్టి అదే ఇళ్లలో రెండు, మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం మేజరైన ప్రతి ఒక్కరికి నివేశ స్థలాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. తాను చాలాసార్లు మణికేశ్వరం గ్రామంలోని శివాలయాన్ని దర్శించు కున్నానని, గుండ్లకమ్మ నదికి ఈ పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదని అన్నారు. టిడిపి కాలంలో చేపల వేట ద్వారా జీవనం సాగించే ఎస్సీ, ఎస్టీ జాలర్లలకు 90శాతం రాయితీపై మోపెడ్, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలను అందించి వారి జీవనాభివృద్ధికి తోడ్పాటు అందించామని గుర్తు చేశారు. అప్పట్లో ప్రభుత్వమే గుండ్లకమ్మ నదిలో చేప పిల్లలను విడుదల చేసి నిషేధ సమయంలో ఆర్థికంగా చేయూత అందించామని గుర్తు చేశారు. గుండ్లకమ్మలో నీరు లేని కారణంగా నేడు జాలర్ల దుస్థితి దారుణంగా ఉందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి నాలుగేళ్లయినా మూడు గేట్లు పెట్టలేని అసమర్ధ ప్రభుత్వమని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలో గేట్లు ఏర్పాటు చేసి సాగునీరు, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని అన్నారు. గుండ్లకమ్మ నదిలో వందల ట్రాక్టర్ల ఇసుక అమ్ముకుని రూ.లక్షలు గడిస్తున్నారని అన్నారు. ఇసుక డ్రెజ్జర్ గుండ్లకమ్మ నది పరిధిలో ఉండడానికి వీల్లేదని, పొలాలు కోతకు గురవుతాయని, బోర్లలో నీరు ఇంకిపోతాదని హంగామా చేసిన నేతలు నేడు నదీ గర్భాన్ని గుల్ల చేస్తుంటే మిన్న కుండటం దేనికి సంకేతమో ప్రజలు ఆలోచించాలని కోరారు. తాము రైతులకు జలసిరి బోర్లు, సోలార్, విద్యుత్ కనెక్షన్లు అందించి వెన్నుదన్నుగా నిలిచామని అన్నారు. అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా చర్మ, డప్పు కళాకారులకు, వృద్ధాప్య, ఒంటరి మహిళ, వితంతు, వికలాంగ, మత్స్యకార పించన్లను మంజూరు చేశామన్నారు. మణికేశ్వరం గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు సరిగ్గా ఉండేది కాదని, టిడిపి ప్రభుత్వంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా లోకేష్ చొరవతో తారు రోడ్డు మంజూరు చేయించి నిర్మించామని గుర్తు చేశారు. సిఎం సహాయ నిధి ద్వారా పేదల వైద్యానికి ఆర్థిక తోడ్పాటు అందించామని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని అన్నారు.



పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మహేంద్రరెడ్డి, తనూజ

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కర్లపాలెం

స్థానిక పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో విజయవాడ యూనియన్ హాస్పిటల్ డాక్టర్ ఎన్ మహేంద్రరెడ్డి, ఎన్ఆర్ఐ హాస్పిటల్ మాజీ అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ బి తనూజ వైద్య పరీక్షలు చేశారు. 120 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఎన్‌సిసి విద్యార్థులు సహాయక సేవలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి, గాదె మధుసూదనరెడ్డి, డేగల రవిరెడ్డి, సీనియర్ న్యాయవాది కళ్లెం హరినాథరెడ్డి, మోదుగుల బసవపున్నారెడ్డి, న్యాయవాది పిట్ల శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, నంగు గోవర్ధనరెడ్డి, పులుగు లక్ష్మారెడ్డి, అట్ల హరిబాబురెడ్డి, మోదుగుల శంకరరెడ్డి, చీరాల శ్రీనివాసరెడ్డి, అట్ల అయ్యప్పరెడ్డి, పిట్టు నాగ అంజనేయరెడ్డి, పిట్ల వసంతరెడ్డి, బన్నారవురి సత్యనారాయణ, అక్కల రమణారెడ్డి, మోహిద్దీన్ బేగ్, మస్తాన్ బేగ్ పాల్గొన్నారు.

కళావతమ్మకు ఏలూరి సంతాపం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కళావతమ్మ మృతిపట్ల టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆదివారం సంతాపం తెలిపారు. ఆమె మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అచ్చెన్నాయుడును ఫోన్లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వేమూరు : టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చయ్య నాయుడు తల్లి కళవతమ్మ మృతి పట్ల టిడిపి వేమూరు అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి కొల్లూరు మండల నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూధన ప్రసాద్, టిడిపి వేమూరు అధ్యక్షులు జొన్నలగడ్డ విజయబాబు సంతాపం తెలిపారు.

3న పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో వార్డు వాలంటీర్లు పెన్షన్లు పంపిణీకి దూరం కావడంతో ఏప్రిల్ 3న ఆయా సచివాలయాల పరిధిలో సిబ్బంది సచివాలయాల వద్ద పెన్షన్లు పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు. పెన్షన్ దారులు దీనిపై అయోమయంలో పడాల్సిన అవసరం లేదన్నారు. ఏప్రిల్ 3న సచివాలయం వద్దకు వెళ్లి పెన్షన్లు తీసుకోవచ్చని చెప్పారు.

వేమవరం విద్యార్థికి జెఎన్‌విలో ప్రవేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు



విద్యార్థి అనిష్ కుమార్

మండలంలోని సూరేపల్లి పంచాయతీలోని వేమవరం ఎంపిపీ (ఎల్ఇ) పాఠశాల విద్యార్థి సిహెచ్ అనిల్ కుమార్ జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో జనవరి 20న జరిగిన పరీక్షల్లో విద్యార్థి సీటులో సాధించటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల విద్యా కమిటీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పులి లాజర్, నీలం దేవరాజు మాట్లాడుతూ 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థి అనిష్ జవహర్ నవోదయ స్కూల్లో 6వ తరగతి నుండి 10 ం 2వరకు సీబీఎస్ఈ సిలబస్తో ఉత్తమ విద్యా బోధన గావించబడి భవిష్యత్తును మరింత ఉన్నతంగా రూపుదిద్దుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. మండలం నుండి అనిష్ కుమార్ ఎంపిక కావటం గర్వకారణమని పేర్కొన్నారు.

టిడిపిలో బిసిలకు సముచిత స్థానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు



మాట్లాడుతున్న బీసీ నాయకులు మల్లికార్జునరావు

టిడిపిలోనే బిసిలకు సముచిత స్థానం లభిస్తుందని టిడిపి బీసీ సెల్ వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్న ఎన్టీఆర్ బీసీల అభ్యున్నతికి, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం టిడిపిని స్థాపించారని అన్నారు. కానీ సిఎం జగన్మోహనరెడ్డి అందుకు భిన్నంగా బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. గడచిన ఐదేళ్లలో బీసీలకు కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కానీ టిడిపి అధినేత చంద్రబాబు బీసీల్లో బాగా వెనుకబడిన వర్గమైన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు హామీలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలో బీసీల్లో అన్ని వర్గాలు వెనకబడే ఉన్నాయని అన్నారు. టిడిపి అధికారానికి వస్తే గతంలో మాదిరి వృత్తులను బట్టి పథకాలు అమలు చేసేందుకు హామీ ఇచ్చారని అన్నారు. చంద్రన్న బీమా రూ.10లక్షలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వాక శేషుబాబు, నాయకులు దీపాల ప్రసాద్, మాచర్ల నాగరాజు, అనగాని ఏడుకొండలు, రాయన్న ప్రసాదరావు, వామనపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆనందబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు



టిడిపిలో చేరిన వారితో ఆనందబాబు

మండలంలోని గొరిగపూడి సర్పంచ్ గరికపాటి మల్లిక, మాజీ ఎంపీటీసీ గరికపాటి వెంకటేశ్వరరావుతో పాటు మరో 20వైసీపీ కుటుంబాలు టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ ఏర్పడిన వాటి నుండి వైసీపీలో పనిచేసి గత ఎన్నికల్లో మెరుగు నాగార్జున గెలుపుకు ఎంతో కృషి చేశానని, మండలంలో ఎక్కడా లేనివిధంగా గొరిగపూడిలో వైసిపికి భారీ మెజార్టీని తెప్పించినట్లు మాజీ ఎంపిటిసి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి తనను నాగార్జున విస్మరించడమే కాక తన ద్వారా చేపట్టిన వివిధ రకాల పనులతో రూ.లక్షలు నష్టపోయానని వాపోయారు. అంతేకాక వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. దీంతోపాటు నాగార్జున వ్యవహార శైలితో తాను ఏనాడో వైసీపీని వీడి టిడిపిలో చేరాలని భావించగా ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన అశోక్ బాబు తనను వైసిపిలోనే పనిచేసేందుకు బుజ్జగించినప్పటికీ అక్కడ కూడా ఇమడలేక టిడిపిలో పనిచేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు.

ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి - పర్చూరు



చర్చిలో మాట్లాడుతున్న యడం బాలాజీ

స్థానిక అంబేద్కర్ నగర్లోని చర్చి నందు ఆదివారం జరిగిన ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి యడం బాలాజీ పాల్గొన్నారు. ఆయన వెంట జంగా అనిల్, వైసీపీ నాయకులు కోట హరిప్రసాద్, గాజుల రమేష్, కోటా శ్రీనివాసరావు ఉన్నారు.

యద్దనపూడి : మండలంలోని లూర్థరన్ చర్చి, సెవెంత్ డే చర్చి, తెలుగు బాప్టిస్ట్ చర్చిలలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. భక్తులుకు పండ్లు, ఫలాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో అన్ని చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



పల్లెకోన ప్రచారంలో వైసీపీ అభ్యర్థి అశోక్ బాబు

అశోక్‌బాబు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన, రాచూరు, ఆళ్ళమూడి గ్రామాల్లో వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలతో ఆయనకు స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు షేరు శ్రీనివాసరావు, పల్లికోన సర్పంచ్ బొల్లెద్దు ప్రదీప్ రాజమ్మ, ఆలముడి సర్పంచి రాంబాబు, రాచూరు సర్పంచి పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో సమీక్షిస్తున్న అశోక్ బాబు

మైనారిటీలతో అశోక్‌బాబు సమీక్ష

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు మండలం కూచిపూడిలోని వైసిపి కార్యాలయంలో భట్టిప్రోలు ముస్లిం సోదర, సోదరీమణులతో వైసిపి అభ్యర్థి అశోక్ బాబు ఆదివారం సమీక్షించారు. భట్టిప్రోలు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం ఆధ్వర్యంలో ముస్లిం మహిళలతో సహా కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం చేయాలని కోరారు. ముస్లిం మైనారిటీలకు వైసీపీ పాలలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ముస్లింల పట్ల వివక్ష చూపిస్తూ వారిని దూరం చేస్తున్న టిడిపి, జనసేన మాటలు నమ్మవద్దని సూచించారు. కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాలు చేపట్టారని అన్నారు. రంజాన్ మాసం కావడంతో ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భట్టిప్రోలు అద్దేపల్లి మసీదు పెద్దలు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ

- జగనన్న కాలనీలో పూర్తికాని గృహ నిర్మాణం
- ఇల్లు పూర్తికాక, బిల్లులు రాక ఆందోళనలో లబ్ధిదారులు
- ప్రభుత్వాలు మారితే అప్పులతో అల్లాడి పోవాల్సిందేనా?



అర్ధాంతరంగా నిలిచిపోయిన ఓ గృహ నిర్మాణం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పేరుగొప్ప.. ఊరు దిబ్బగా మారింది జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణం. ప్రభుత్వ మాటలకు, ఆచరణకు పొంతన లేకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల వాగ్దానంలో భాగంగా జగనన్న కాలనీ ఏర్పాటు చేసి గృహాలు నిర్మించి తాళాలు చేతికి ఇస్తామని గత ఎన్నికల సమయంలో చెప్పడంతో ప్రజలు వైసిపికి 151 మంది శాసనసభ్యులను అందించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణ నామమాత్రంగా మారిపోయింది. ముఖ్యంగా జగనన్న గృహ లబ్ధిదారులకు తీవ్ర నిరాశ మిగిల్చారు. ప్రతిష్టాత్మకంగా స్థల సేకరణను జగనన్న కాలనీ లేఅవుట్లను తమ పార్టీ వైసిపి కార్యకర్తలకు అండగా నిలబడి కాంట్రాక్టులు అప్పజెప్పి కోట్ల రూపాయల నిధులను వారికి అందజేశారే తప్ప గృహ నిర్మాణాలపై దృష్టి సారించలేదని మండలంలోని గృహ నిర్మాణ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇప్పటివరకు 24 పంచాయతీలలో 10 శాతం మాత్రమే గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని, అవి కూడా తమ సొంత నిధులు అప్పులు తెచ్చి కట్టుకున్నారే తప్ప పూర్తిగా బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. అంతేకాకుండా మిగిలిన 90 శాతం గృహ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని, వాటి ప్రభుత్వ వారిచే రూ.1.80 లక్షలతో నిర్మించుకోలేమని వారు వదిలివేశారు. అయితే మండలంలోని గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వాలు తారుమారు అయితే తాము ఆ గృహాలను ఎలా పూర్తి చేసుకోవాలని ఆందోళన చెందుతున్నారు. టిడిపి ప్రభుత్వంలో గృహ నిర్మాణాల కోసం ఒక్క రూపాయిని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో వేశారు. గత ప్రభుత్వం ఒక్క రూపాయి వేసినందున మీకు ఆ పథకం అందినట్లే అని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా వారిని అనర్హులుగా గుర్తించింది. రూపాయి అకౌంట్లో వేసినంతమాత్రాన ఇల్లు పూర్తవుతుందా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇది దుర్మార్గమని పేర్కొంటున్నారు. రాబోయే ఏ ప్రభుత్వమైనా తమకు ఆగిపోయిన బిల్లులు మరియు గృహాలు పూర్తి చేసి ఇచ్చే విధంగా భరోసా కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి: రాజారామయ్య, సిపిఎం మండల కార్యదర్శి, త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలంలో జగనన్న పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులందరికీ బిల్లులు చెల్లించాలి. అప్పులు చేసి పేదలు పక్కా గృహాలు నిర్మించుకున్నారు. బిల్లు చెల్లింపులో ఇప్పటికే జాప్యం జరిగింది. దీనికి తోడు ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రభుత్వం మారితే బిల్లులు వస్తాయన్న నమ్మకాలు కూడా లేవు. అందుచేత పక్కా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులందరికీ వెంటనే బిల్లులు మంజూరు చేయాలి.

మెరుగైన వైద్యం కోసం..
గిరిజన మహిళ ఒంగోలు తరలింపు



కుడుముల వీరమ్మ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల నారుతడికెల గిరిజన గూడేనికి చెందిన కుడుముల వీరమ్మకు గత 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఇప్పటి దాకా ఆమెకు సంతానం లేదు. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల గర్భవతి. అయితే ఆమెకు తీవ్రంగా రక్తస్రావం అవుతుండడంతో విషయాన్ని ఐటిడిఎ అంబులెన్స్ డ్రైవర్ నలగాటి వెంకట్రామయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆ మహిళను అంబులెన్స్ ద్వారా యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలకు ఆదివారం తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు కూడా మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు పంపించారు. గత 15 ఏళ్లుగా సంతానం లేక ప్రస్తుతం గర్భవతిగా ఉన్న ఆమెకు రక్తస్రావం అవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమెను కాపాడాలని కోరుతున్నారు.



బహుమతులను అందజేస్తున్న మేషక్ బాబు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

ప్రజాశక్తి-చినగంజాం

మానవాళి పాపముల పరిహారం నిమిత్తం ఏసుక్రీస్తు ప్రభువు తన ప్రాణమును బెట్టి, మానవాళి పాపములకు ప్రాయశ్చిత్తం జరిగించి తిరిగి లేచిన రోజే ఈస్టర్ అని బ్రదర్ మేకల మేషక్ బాబు అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా చినగంజాం అంబేద్కర్ నగర్లోని పెద్దచర్చి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఏర్పాటు చేసిన ప్రార్థనా సమావేశంలో ఆయన దైవ వర్తమానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు ఏర్పాటు చేసిన పాటల పోటీలలో మొదటి బహుమతి బత్తుల సోని, రెండో బహుమతి మేడికొండ ఎలిశెమ్మ, మూడో బహుమతి మేడికొండ సరళ, నాలుగో బహుమతి కె రాజకుమారి, అయిదో బహుమతి సలగల మరియమ్మ గెలుచుకున్నారు. ఈ బహుమతులను గ్రామీణ వైద్యులు, రేషన్ డీలర్ సంఖ్యా విశ్వనాథం జ్ఞాపకార్థం ఆయన సతీమణి సుజాత అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ వాసులు సమాధి తోటకు వెళ్లి చనిపోయిన వారి కుటుంబ సభ్యుల సమాధులను రంగులు, పూలతో అందంగా అలంకరించి మృతినొందిన తమ వారిని జ్ఞాపకం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం సభ్యులు మేడికొండ ప్రేమ్ కుమార్, ప్రభు కుమార్, అల్లాడి నవీన్, రైల్వే ఉద్యోగి వెంకట్రావు, మద్దిరాల పౌలు, మేడికొండ బాబు, పాదర్తి ఎల్లమంద, సలగల శ్రీనివాసరావు, మేడికొండ సురేష్, కందుల పృథ్వీ, మేడికొండ అనితతో పాటు 200 మంది ప్రజలు సమాధి తోటకు వచ్చి చనిపోయిన వారి రక్తసంబంధీకులను జ్ఞాపకం చేసుకున్నారు. అదేవిధంగా చిన్నగంజాం మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చిలలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

బస్సు యాత్ర సభాస్థలి పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించిన మేమంతా సిద్ధం బస్సుయాత్ర ఈ నెల 7న ప్రకాశం జిల్లా పొదిలికి చేరుకుంటున్న సందర్భంగా బస్సు యాత్ర సభాస్థలిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు, సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం, మార్కాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ఆదివారం పర్యవేక్షించారు. మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పొదిలి మండలం కె కె మిట్ల అడ్డరోడ్డు వద్ద సభా స్థలాన్ని మరియు భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు.

మానవత్వం చాటిన కరణం వెంకటేష్

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు • దగ్గరుండి వైద్యశాలకు పంపించిన వైనం



సంఘటనా స్థలంలో బాధితురాలికి అండగా కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను దగ్గరుండి 108 వాహనంలో వైద్యశాలకు పంపించి సపర్యలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బాపట్ల పట్టణానికి చెందిన కళ్యాణి అనే మహిళ పట్టణంలోని ఓ షాపింగ్ మాల్ లో వస్త్రాలు కొనుగోలు చేసి కుమారుడు భార్గవ్ తో కలిసి ద్విచక్ర వాహనంపై రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన ప్రయాణం చేస్తుంది. అయితే ప్రమాదవశాత్తు ఆ మహిళ చీర కొంగు ద్విచక్ర వాహన చక్రానికి చుట్టుకోవడంతో ఆమె ఒక్కసారిగా రోడ్డుపై డివైడర్‌కు పడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో అదే మార్గంలో కారు లో ప్రయాణిస్తున్న చీరల నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ప్రమాదం ఘటనను గుర్తించి హుటాహుటిగా వాహనాన్ని దిగారు. వెంటనే మహిళ వద్దకు వెళ్లి ఆమెకు సపర్యాలు చేశారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని వెంటనే 108 వాహనాన్ని ఆయనే స్వయంగా పిలిపించారు. మహిళ బాపట్ల వాసి కావడం ఎవరూ లేకపోవడంతో ఆమెకు ధైర్యం చెబుతూ ఓవర్ బ్రిడ్జిపైనే ఆమెతోపాటు ఉన్నారు. 108 వాహనం రావడంతో దగ్గరుండి వాహనాన్ని ఎక్కించి వైద్యశాలకు పంపించారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యానికి సంబంధించి ఎలాంటి అవసరం అయినా తాను ఉన్నానని ఆమెకి ధైర్యం చెబుతూ వెంకటేష్ తన అనుచరుల సాయంతో ఆమెను వైద్యశాలకు పంపించారు. ఆపత్కాలంలో మానవత్వం చాటిన వెంకటేష్ సేవా భావం పట్ల క్షతగాత్రులు రాలైన కళ్యాణి తో పాటుగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ చేశారు వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పొదిలి ఆర్టీసీలో అధికారుల ఇష్టారాజ్యం



చేతికి కెనాల్‌తో విధులకు హాజరైన డ్రైవర్ బాజీ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ఆర్టీసి డిపోలో అధికారుల ఇష్టారాజ్యంగా మారి ఉద్యోగులు, కార్మికులకు కాల్చుకు తింటున్నారు. శనివారం ఒక ఉద్యోగి అనారోగ్యంతో ఉన్నా విధులు నిర్వహించాలని తీవ్రంగా ఒత్తిడి చేయడంతో గతిలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో 103 డిగ్రీల జ్వరంతో విధులకు హాజరైన సంఘటన ఉద్యోగులు, కార్మికులపై ప్రభుత్వ నిర్బంధానికి నిదర్శనంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే.. పొదిలి డిపోలో డ్రైవర్ ఎండిఎ బాజీ స్టాఫ్ నెం. 627554 డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతున్న బాజీ వైద్యుడి వద్దకు వెళితే అత్యధికంగా 103 జ్వరం వచ్చినట్లు ధృవీకరించారు. డాక్టర్లు అతనికి పరీక్షలు చేసి సెలైన్ పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తాను డ్యూటీ చేయలేనని రెండు రోజుల సెలవు కోసం డిపో అధికారులకు అర్జీ ఇచ్చాడు. తన వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తన స్థానంలో మరొక డ్రైవర్‌ని బదులుగా ఇచ్చి రెండు రోజులు సెలవు తీసుకున్నాడు. కానీ డిపో ట్రాఫిక్ సూపరింటెండెంట్ ధనమ్మ ఒకరోజే సెలవు మంజూరు చేసి మరుసటి రోజు అనగా శనివారం డ్యూటీ బుక్ చేశారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న బాజీ 'అమ్మ నా చేతికి కెనాల్ కట్టి ఉన్నది. డ్యూటీ చేయలేను' అని కోరినా కూడా లేదు డ్యూటీ చేయవలసిందే అని చెప్పి ఆమె సదరు డ్రైవర్‌ను బుక్ చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో విధులకు వచ్చిన బాజీ సిఐ మేడంను తన పరిస్థితిని వివరించి అడగగా నాకు ఏమీ తెలియదు అని సమాధానం చెప్పారు. గత్యంతరం లేని స్థితిలో బస్సు తీసుకుని విధులకు వెళ్లాడు. ఈ విషయంపై సహచర ఉద్యోగులు, కార్మికులు డిపో అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు.

డిపో సమస్యలపై నేటి నుంచి రిలే దీక్షలు

పొదిలి డిపోలో మేనేజర్ నిర్లక్ష్య వైఖరి కారణంగా సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఎంప్లాయీస్ యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నిసార్లు డిపో మేనేజర్‌కు విన్నవించినా, మెమోరాండం ఇచ్చినా ఫలితం లేకపోవడంతో నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రద్దు చేసిన సర్వీసులను పునరుద్ధరించాలని, మార్చిన షెడ్యూల్స్‌ను యథావిధిగా తిప్పాలని, కాలపరిమితి ముగిసిన ఆర్‌ఎస్‌బిని మార్చాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరుగు దీక్షలను జయప్రదం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.

రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి

సంతనూతలపాడు టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ ఓటర్లను కోరారు. మండలంలోని పేర్నమిట్ట 39వ డివిజన్ మంత్రిచెట్టకాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడకా స్వాములు, నాయకులు ఆరికట్ల సుమతి, నల్లూరి ప్రవీణ్, పెంట్యాల శ్రీనివాసరావు, లత, పద్మ, బోడపాటి రాంబాబు, సుధారాణి, షేక్ అమానుల్లా, నరేన్, పాతూరి నాగేశ్వరావు, కరణం నారాయణ, మాధవి, చౌదరి, మలగా వెంకట్రావు, నాటకం శంకర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో బీఎన్ విజయ్ కుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కొత్తపట్నం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టిడిపి నాయకులు నుసం చెన్నయ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన వైసిపి నాయకులు చందూరి ఏడుకొండలు, పోతూలూరి శ్రీను, మీరిగ నాగేంద్రం, నందూరి ఏడుకొండలు, మలశం నాగరాజు, పోతూలూరి బ్రహ్మయ్య, కొత్తపట్నం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మద్దిల శ్రీనివాసులరెడ్డి, కాముట్ల సుబ్బారెడ్డి, పురిణి నాంచారుల రెడ్డి, మద్దిల బాలకోటిరెడ్డి, రాగాల రవీంద్ర రెడ్డి దామచర్ల జనార్ధనరావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారితో పాటు కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారు 120 మందికి జనార్ధనరావు పార్టీ కండవాలు కప్పి స్వాగతం పలకారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని దామచర్ల జనార్ధనరావు సూచించారు. కార్యక్రమంలో ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, సింగిరి శ్రీను, డివిజన్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటూరు ఉదయం స్ఫూర్తితో


మహిళా సమస్యలపై ఉద్యమిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళా ఉద్యమ నేత, ఏపీ ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యవస్థాపకులు మోటూరు ఉదయం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమాలు సాగిద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. మోటూరు ఉదయం 22వ వర్ధంతి కార్యక్రమం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య నగర్‌లో ఆదివారం జరిగింది. తొలుత మోటూరు ఉదయం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బత్తుల పెద్దగోవిందమ్మ పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గుంటూరు జిల్లా, కమ్మవారిపాలెంలో 1924లో రైతు కుటుంబంలో మోటూరు ఉదయం జన్మించారన్నారు. కమ్యూనిస్టు భావాలు కలిగిన వారి కుటుంబంలో పుట్టిన ఆమె చిన్నతనం నుంచే స్వేచ్ఛ, స్వతంత్ర భావాలు కలిగి వుండేవారని తెలిపారు. ఆమె భర్త మోటూరు హనుమంతరావు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళా సంఘాన్ని స్థాపించి, రాష్ట్రం నలుమూలల విస్తరింప చేయడంలో ఉదయం ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆనాడు సమాజంలో వున్న మూఢ భావాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, స్త్రీ, పురుష సమానత్వం కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఏపిలో సైకిల్ తొక్కిన మొదటి మహిళాగానూ, మొదటి మహిళా మెడికల్ రిప్రజంటేటివ్‌గా పనిచేశారన్నారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ప్రపంచానికి ప్రమాదకరంగా మారిన ఫాసిస్టు యుద్ధానికి వ్యతిరేకంగా మహిళా బుర్రకథ దళాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ శాంతిని కోరుతూ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఆనాటి ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగించగా భర్తతో కలిసి ఆమె అజ్ఞాత జీవితం గడిపారని, నెలల తరబడి అరెస్టులై.. జైలు జీవితం గడిపారన్నారు. వారిద్దరి కుమార్తెలు ప్రజావైద్యులుగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. మోటూరు ఉదయం జీవితం మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉదయం తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు కట్టుబడి ఉన్నారన్నారు.

ఉదయం స్ఫూర్తితో ఐద్వా ఆధ్వర్యంలో ఒంగోలులో మోటూరు ఉదయం ట్రస్టు ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రం నడుపుతున్నామన్నారు. గర్భిణులకు ప్రతినెలా మూడవ శుక్రవారం బెతూన్ నర్సింగ్ హోమ్‌లో ఆమె మనుమరాలు డాక్టర్ ఉదయిని సహకారంతో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు పి రమణ, డి. మధురవాణి, కె.సామ్రాజ్యం, కె.రమాదేవి, కె.సుబ్బులు, కె.జయమ్మ, డి.తిరుపతమ్మ, సిహెచ్ గురవమ్మ, ఎస్.బుజ్జి , జి.మరియమ్మ, ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



మోటూరు ఉదయం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి సురేష్

ఇఫ్తార్ విందులో మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ షాదీ ఖానాలో రంజాన్ నెల పురస్కరించుకొని ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. అక్కడ రంజాన్ నెల ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్.ఇస్మాయిల్, షేక్.పటేల్, షేక్.సలీంభాష, షేక్.సుల్తాన్, షేక్.కరీం, షేక్.అబ్దుల్లా, షేక్.నౌషాద్, ఆదిమూలపు విశాల్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉదయం పది నుంచి 12 గంటల వరకు చిన్నారులతో 'చదవటం మా కిష్టం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. పిల్లలతో జాతీయ నాయకుల జీవిత చరిత్రలకు సంభందించిన కథలు చదివించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యస్.అనిల్, యం.శివకుమారి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో చదివిస్తున్న దృశ్యం

బాపట్లలో అక్రమాల అధిపతి 'కోన'

ప్రజాశక్తి బాపట్ల

గంజాయి, ఇసుక దందా, అందిన కాడికి అందినంత దోచుకోవటం, అవినీతి అక్రమాల తోనే ఎమ్మెల్యే కోన రఘుపతి మొత్తం పదవీ కాలం పూర్తయిందని తెలుగుదేశం పార్టీ అధి నేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఆదివారం బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ బాపట్లలోని స్థానిక సమస్యలపై ప్రత్యేకంగా ప్రస్తావించిన చంద్రబాబు ఎమ్మెల్యే రఘుపతిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సూర్యలంక ప్రాంతంలో 400 ఎకరాల భూమి ని కాజేయాలని చూస్తున్నారని విమర్శించారు. అసైన్డ్ భూముల్లోని ఇసుకను దోచేసి కోట్లాది రూపాయలు దిగమింగారని విరుచుకుపడ్డారు. బాపట్లలో ఒకే ఒక్క పెట్రోల్ బంకు విషయాన్ని

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు

మరోసారి చంద్రబాబు ప్రస్తావించారు. ఈ స్థాయిలో అవినీతి అక్రమాలు బాపట్ల నియో జకవర్గంలో చోటు చేసుకోవటం సిగ్గుచేట న్నారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బాపట్ల భావ దేవుని ఆలయ అభివృద్ధి పేరుతో వసూలు చేసిన విరాళాలను కూడా ఈ నాయ కులు వదల్లేదన్నారు. ఈ స్థాయిలో అవినీతికి పాల్పడిన రఘుపతిని ఓడించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాపట్ల లో 500 రోజుల పైగా అన్నా క్యాంటీన్ నిర్వ హిస్తున్న టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ పనితీరు ను ప్రశంసించారు. ప్రచారరథంపై నరేంద్ర వర్మ, జనసేన నేత శివన్నారాయణ, జయప్రకాష్ నారాయణ ఉన్నారు.

రైతుల నుంచి

ధాన్యం కొనే దిక్కులేదు..

- సాగునీరు, తాగునీరు ఇవ్వలేని అసమర్ధుడు జగన్
- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, మార్కాపురం

'రాష్ట్రంలో వైసిసి ప్రభుత్వ హయాంతో రైతాంగం పూర్తిగా చితికిపోయారు.. వ్యవసాయ కూలీలు పనులు లేక నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.. తుఫాను, వరదలు వస్తే ప్రభుత్వం నుంచి సాయం లేదు.. కాలువల్లో పూడికలు తీయక రైతులు పంటలు నీట మునిగి నష్టాల పాలయ్యారు. రైతుల నుంచి ధాన్యం కొనే దిక్కు లేదు' అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రభుత్వ వైఖరిపై దుయ్యబట్టారు. ప్రజాగళంలో భాగంగా చంద్రబాబు ఆదివారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో ప్రజల నుద్దేశించి మాట్లాడారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఆకాశంలోనే తిరిగాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. తుపానుతో పంటలు నీటిలో మునిగిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి జగన్ పరదాలు కట్టుకొని వచ్చాడన్నారు. పొలాల్లోకి రాకుండా రోడ్డుపై కార్పెట్‌లపై నడిచి వెళ్లాడన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పంటలకు సాగునీరు,ప్రజలకు తాగునీరు ఇవ్వలేని అసమర్ధుడిగా జగన్ నిలిచారన్నారు. సభలో బాపట్ల పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి టి కృష్ణప్రసాద్ ప్రసంగించారు.



బాపట్లలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు



మార్కాపురంలో సభకు హాజరైన జనం

చంద్రబాబుకు ఘన స్వాగతం

మార్కాపురం చేరుకున్న టిడిపి అధినేత చంద్రబాబుకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్, దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, పర్చూరు అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, కనిగిరి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి..స్వాగతం పలికారు.

టిడిపిలో చేరిన పెద్దిరెడ్డి

వైసిపి నేత పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయ నకు కండువా వేసి.. చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు.

కందుల వ్యాఖ్యలతో విస్తుపోయిన జనం

చంద్రబాబు పాల్గొన్న ప్రజాగళం సభలో మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యలతో జనం విస్తుపోయారు. కందుల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేసేందుకు చంద్రబాబు అవకాశం కల్పించారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తనను గెలిపించుకోవాలన్నారు. లేనిపక్షంలో తన శవాన్ని చూడాల్సి వస్తుందని మాట్లాడారు. దీంతో ఒక్కసారిగా జనం విస్తుపోయారు. ఎంపీ అభ్యర్థి మాగుంట మాట్లాడుతూ అందరూ ఉత్సాహంగా పని చేయాలని కార్యకర్తలను కోరారు. చంద్రబాబు అనుభవం కలిగిన వ్యక్తి అన్నారు. ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి రాబోతోందన్నారు. తనతో పాటు కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని మాగుంట కోరారు.



చంద్రబాబును కలిసిన దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్, పర్చూరు అభ్యర్థి ఏలూరి, టిడిపిలో చేరిన పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి